ప్రజాజ్యోతి
శనివారం 02 మే 2026 12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

# బాలల సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాలప్రతినిధి,మే1 ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో ఆరేళ్లలోపు పిల్లలు అంగవైకల్యానికి గురికాకుండా చూడాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'బాల భరోసా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన మే డే వేడుకలు, బాల భరోసా, మరియు నశాముక్త్ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించామని, లోపాలు ఉన్న వారికి హైదరాబాద్‌లోనైనా మెరుగైన చికిత్స అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉంటుందని, సమస్యలను తక్షణమే పరిష్కరిస్తుందని తెలిపారు. యువత విదేశాల్లో ఉద్యోగాలు పొందేలా శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం మేరకు తెలంగాణను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు 'ఈగల్ టీమ్' పనిచేస్తోందని, యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మంత్రి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, స్కూటీలు, ఈఆటోలను పంపిణీ చేశారు. రాష్ట్ర వికలాం

# కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షపాతిగా పనిచేస్తుంది

- మే డే స్ఫూర్తితో కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తాం
- కార్మికులకు మే డే శుభాకాంక్షలు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని, మే 01 (ప్రజాజ్యోతి):**

కార్మికుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథని గాంధీచౌక్ లో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించారు. 2

# కార్మికుల పోరాటమే మేడే కు స్ఫూర్తి

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్* హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే



**తంగళ్ళపల్లి, మే -01(ప్రజా జ్యోతి)**

అన్ని రంగాల కార్మికులకు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మే డే సందర్భంగా తంగళ్ళపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలను శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. మే డే వేడుకలు ఆనాడు కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారి స్ఫూర్తిగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్మికుల కష్టం,చెమట చుక్కలతో రూపుదిద్దుకున్న వస్తువులను మనం నిత్య జీవితంలో ఉపయోగిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గిగ్ వర్కర్ల కోసం అసెంబ్లీలో చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నారని,వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 2

# బాలల భవిత.. అభివృద్ధికి భరోసా



- ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు
- విద్య, వైద్యం అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ 2

**వేములవాడ,మే,1:ప్రజాజ్యోతి.**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా బాల భరోసాపై వేములవాడ ఏరియా ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమంబాలల భవిత.. అభివృద్ధికి ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా బాల భరోసా పై వేములవాడ ఏరియా ఆసుపత్రిలోశుక్రవారంఅవగాహన కార్యక్రమాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షే మ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ఆ ద్వర్యంలో నిర్వహించగా,ముఖ్య అతిథులుగాప్రభుత్వవిప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# మంథని అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

- గోదావరి నదిలో స్వచ్ఛ జలాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి
- పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- ప్రభుత్వ భవనాల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి
- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**మంథని, మే 01 (ప్రజాజ్యోతి):**

మంథని పట్టణ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అభివృద్ధి కోసం విడుదల చేస్తున్న నిధులతో సకాలంలో పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంథని పట్టణంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా గోదావరి నదిని సందర్శించిన మంత్రి, నదిలో స్వచ్ఛమైన నీరు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న కొత్త మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించిన మంత్రి, భవన నిర్మాణంలో కొన్ని మార్పులు సూచించారు. ప్రతి గది స్పష్టంగా కనిపించేలా ఉండాలని, సమృద్ధిగా గాలి, వెలుతురు వచ్చే విధంగా నిర్మాణం చేయాలని తెలిపారు. విద్యుత్ వినియోగం సమర్థవంతంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి గదికి కిటికీలు ఉండాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ఆర్డీవో, ఎంఆర్వో, సమగ్ర మండల కార్యాలయ సముదాయాలను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.
ఎంపీడీవో కార్యాలయంలోని పాత భవనాన్ని ఐటి శాఖకు కేటాయించి పునరుద్ధరణ 2

# జిల్లా సాండ్ కమిటీ సమావేశం

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే - 01 (ప్రజాజ్యోతి)** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర నిర్మాణాలు స్థానిక అవసరాల కోసం గుర్తించిన నూతన ఇసుక రీచ్ లపై సమావేశం నిర్వహించారు. జిల్లాలో నూతన ఇసుక రీచ్ ల కోసం వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో పలు ఇసుక రీచ్ లు పరిశీలించగా.. దానిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం మైనింగ్, నీటి పారుదల, 2



## కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షపాతిగా పనిచేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ సమాజ పురోగతికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అర్హులైన మున్సిపల్ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తామని, జీతాల పెంపుదల కోసం కృషి చేస్తామన్నారు. ఎన్ఎంఆర్ కార్మికులను కాంటాక్ట్ పరిధిలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని, కార్మికుల సంక్షేమం కోసం మే డే స్ఫూర్తితో పని చేస్తామని అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పూర్త గణేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## మంథని అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలని మంత్రి సూచించారు.మంథనిలోని అయ్యగారి చెరువును సందర్శించిన మంత్రి బండ్ సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రహదారి క్లియర్ చేసే చర్యలు తీసుకోవాలని నీటిపారుదల అధికారులను ఆదేశించారు.టాస్క్ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి, కొన్ని చిన్న మార్పులు చేయాలని సూచించారు.మంత్రి పర్యటనలో ఆర్డీవో సురేష్, ఎమ్మార్వో ఆరిఫ్ఉద్దీన్ , మున్సిపల్ కమిషనర్ మనోహర్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జిల్లా సాండ్ కమిటీ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

భూగర్భ, వ్యవసాయ శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ సాండ్ కమిటీ (డీ ఎల్ ఎస్ సీ) సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, నీటి పారుదల శాఖ, భూగర్భ జల శాఖ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# కార్మికుల పోరాటమే మేడే కు స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దేశంలోని ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు కార్మికుల శ్రమ వల్ల నేటికి చెక్కు చెదరకుండా ఉన్నాయని వివరించారు. వేలాది మంది కార్మికులు పని చేస్తున్న ఆర్టీసీలో ఉన్న సమస్యలను మూడు రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ముంగిపు పలికారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఐటీఐ లను ఏటీసిలుగా అప్ గ్రేడ్ చేసిందని వెల్లడించారు. రతన్ టాటా వారితో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి నూతన టెక్నాలజీకి అనుగుణంగా మండేపల్లి,రుద్రంగికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేశారని వెల్లడించారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో అందించే వివిధ పథకాలు వినియోగించాలని పిలుపు నిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొనే కోర్సులు ఉన్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు. మహాత్మా గాంధీజీ ప్రకారం అందరికీ సమాన గౌరవం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.కార్మిక శాఖ వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఆ శాఖ ద్వారా అందించే పథకాలు,లబ్ధి పొందాలని సూచించారు. అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో కార్మికులకు బీమా చేయిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల వారికి కూడా ప్రభుత్వం బీమా అందిస్తుందని వివరించారు. అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ కుటుంబ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నదని పేర్కొన్నారు. స్థానిక పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా యువత,విద్యార్థులకు శిక్షణ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని వెల్లడించారు. శిక్షణకు యువత తప్పకుండా హాజరు కావాలని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న వారు అందరూ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ చూపిన పలు సంస్థలు,ఉద్యోగులు,విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. వైద్య ఆరోగ్య శాఖ,బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్,ఎస్పీతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ నాగేంద్రాచారి,నజీర్ అహ్మద్,పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్,లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు,ప్రిన్సిపాల్ కవిత,సర్పంచులు గాధగోని సాగర్,రచన తదితరులు పాల్గొన్నారు.




### అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్న పోలీసులపై దురుసు ప్రవర్తన – నిందితుడు పరారీలో

**వీణవంక, మే 1(ప్రజాజ్యోతి )**వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పోలీసులకు చిక్కకుండా పరారైన ఘటన స్థానికంగా కలకలం రేపింది.పోలీసుల కథనం ప్రకారం... టి ఎస్ 25టీ 4087 నెంబర్ గల మహేంద్ర ట్రాక్టర్‌తో గ్రామ శివారులోని మానేరు వాగు నుండి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో వీణవంక ఎస్సై సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. ట్రాక్టర్‌ను అడ్డుకునే ప్రయత్నం చేయగా, డ్రైవర్‌గా ఉన్న చెవుల సురేష్ పోలీసులతో దురుసుగా ప్రవర్తించి, ప్రమాదకరంగా వాహనాన్ని నడిపాడు.ఈ క్రమంలో ట్రాక్టర్‌ను అక్కడే వదిలివేసి సురేష్ పరారయ్యాడు. పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, నిందితుడు చెవుల సురేష్‌పై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.ప్రస్తుతం నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు వీణవంక ఎస్సై తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాలల భవిత.. అభివృద్ధికి భరోసా

(మొదటి పేజీ తరువాయి)



డీఈఐసీ కేంద్రంలో 85 మంది పిల్లలకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పిల్లలకు చికిత్స అందిస్తుండగా, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ పరిశీలించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పా లన ప్రగతి ప్రణాళిక కార్యక్రమా న్నిప్రారంభించారనిగుర్తుచేశారు ఇందులో భాగంగా జూన 12వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ లు, మున్సిపాలిటీ ల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమా లు, చెత్తాచెదారం తొలగింపు ప నులు చేయించామని వివరించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ ని ర్ధారణ పరీక్షలు, సేవలు అందిం చామని తెలిపారు. పోలీస్ శాఖ, రవాణా శాఖఆధ్వర్యంలోఅరైవ్.. అలైవ్* కింద రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అ వగాహన కల్పించారని గుర్తు చే శారు. డ్రైవర్లకు వైద్య, కంటి పరీ క్షలు చేయించామనిపేర్కొన్నారు. త్వరలో ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ ఇతర ఆసుపత్రుల పరిధిలో అధునాతన వైద్య సేవలు, నూతన బెడ్లు అందు బాటులోకి రానున్నాయని తెలిపారు. ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు జిల్లాలో అందుతున్నాయని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు, అనారోగ్య బాధితులకు వైద్య సేవలు పొందేందుకు ఎల్ఓసీలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్నామని తెలిపారు. వేములవాడ, ఏరియా ఆసుపత్రి, హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో మాత్రమే మోకాళ్ల ఆపరేషన్లు జరుగుతు న్నాయని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆసుపత్రికి కావలసిన వైద్య పరీక్షల యంత్రాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే వారికి ప్రేమ, గౌరవంతో వైద్య సేవలు అందించాలని సూచించారు.

***ఎదుగుదల లోపించిన పిల్లలకు వైద్య సేవలు***

5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, డీఐఓ నాగేంద్రబాబు, వైద్యులు సంపత్ కుమార్, దివ్య, నయీమా, డిప్యూటీ డెమో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**కొత్తపల్లి, మే 1 (ప్రజాజ్యోతి )**
కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని కొత్తపల్లి 17వ డివిజన్‌లో పూర్తయిన తొలి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. లబ్ధిదారులు పెంటి శ్రీలత-శ్రీకాంత్ దంపతుల ఇందిరమ్మ ఇల్లును సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి గృహ ప్రవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తొలి విడతలో మంజూరైన లబ్ధిదారులతో పాటు ఇంకా మిగిలిపోయిన అర్హులైన ప్రతి కుటుంబానికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, చిలుక హన్మంత రెడ్డి, గున్నాల రమేష్, చింతల శ్రీనివాస్ రెడ్డి, జేరిపోతుల వాసు, యాస్వాద రాజకుమార్, కొండం శ్రీనివాస్, సంగం మునిందర్, రాపర్తి రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చికాగో వీరుల పోరాట స్ఫూర్తితోనే శ్రమజీవులకు స్వేచ్ఛ

**మే డే వేడుకల్లో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**చికాగో**



**వేములవాడ,మే,1:ప్రజాజ్యోతి** వేములవాడపట్టణంలో అంతర్జా తీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా వేములవాడ మున్సిపల్ కార్యాలయం వద్ద వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, ఎర్ర జెండాను ఆవిష్కరించి, శ్రమజీవులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.చికాగో పోరాట స్ఫూర్తిని గుర్తుచేస్తూ.. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు ప్రసంగిస్తూ, మే డే చరిత్రను, దాని వెనుక ఉన్న త్యాగాలను సవివరంగా గుర్తుచేశారు. "మే 1 అంటే కేవలం ఒక సెలవు దినం కాదు, అది శ్రమజీవుల పోరాటాల చరిత్ర. 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో '8 గంటల పని దినం' కోసం వేలాది మంది కార్మికులు చేసిన సమ్మె ప్రపంచ చరిత్రను మలుపు తిప్పింది. హేమార్కెట్ మారణకాండలో అనేకమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి ఆనాటి పోరాటం, వారి త్యాగాల వల్లే నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని, పని భద్రత, కనీస వేతనాలు వంటి హక్కులను పొందగలుగుతున్నారు. చికాగో కార్మికుల ఆ స్ఫూర్తిని మనం ఎప్పటికీ మరువకూడదు," అని ఆయన ఉద్ఘాటించారు.చైర్మన్ తన ప్రసంగంలో దేశాభివృద్ధిలో కార్మికుల పాత్రను కొనియాడారు. "దేశం అభివృద్ధి చెందుతోందంటే, పట్టణాలు, నగరాలు శుభ్రంగా, సుందరంగా ఉన్నాయంటే దానికి కారణం కార్మికుల కష్టం, వారి చెమటే. సమాజ నిర్మాణానికి కార్మికులే వెన్నెముకగా నిలుస్తున్నారు. వారికి గౌరవప్రదమైన జీవితం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత," అని స్పష్టం చేశారు. మే డే స్ఫూర్తిని కొనసాగిస్తూ, కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని చైర్మన్ పిలుపునిచ్చారు. చట్టబద్ధమైన పోరాటాల ద్వారానే తమ హక్కులను మరింత బలోపేతం చేసుకోవాలని, అలాగే సమాజ అభివృద్ధిలో కూడా చురుకైన భాగస్వాములు కావాలని కోరారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా, మున్సిపల్ యంత్రాంగం మరియు తాను స్వయంగా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, సిఐటియు (CITU) నాయకులు, వివిధ మున్సిపల్ విభాగాల కార్మికులు మరియు శ్రమజీవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మే డే సందర్భంగా జెండా ఎత్తి వేడుకలు

**శంకరపట్నం , మే 1 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లాశంకరపట్నం, మొలంగూర్ లో కార్మికుల పోరాటాలకు గుర్తుగా జరుపుకునే మే డేను పురస్కరించుకొని మే 1 న మొలంగూర్ గ్రామాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్మిక సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు ఎర్రజెండా ఎగురవేసి నివాళులర్పించారు.జెండా ఆవిష్కరణమండల కేంద్రంలోని కార్మిక సంఘం కార్యాలయం వద్ద సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ఎర్రజెండా ఎగురవేశారు. 1886లో చికాగో కార్మికుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. "కార్మిక ఐక్యత వర్ధిల్లాలి 8 గంటల పని దినం సాధించాం అంటూ నినాదాలు చేశారుమండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో కార్మిక నాయకులు మాట్లాడుతూ కనీస వేతనం, పని భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ హక్కులపై అవగాహన కల్పించారు మే డే అంటే కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలకు గుర్తు. 8 గంటల పని దినం, కనీస వేతనం సాధించిన రోజు ఇది. కార్మిక సంఘాల నాయకులు, కూలీలు, హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూదర్ రాజు ఉపసర్పంచ్ దండు రాజేష్ మాజీ సర్పంచులు దండు సాయిలు మోరే శ్రీనివాస్ నాంపల్లి శంకర్ అన్ని పార్టీ నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా మేడే వేడుకలు

**గంభీరావుపేట మే 1 (ప్రజా జ్యోతి)**;గంభీరావుపేట మండలంలో శుక్రవారం రోజున ఘనంగా మేడేవేడుకలునిర్వహించారు. అమాలి కార్మికులు భవన నిర్మాణ కార్మికులు, విద్యుత్ కార్మికులు, పారిశుద్ధ కార్మికులు ,పలు సంఘాల నాయకులు.నర్సా గౌడ్,లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి ,దేవరాజు, సత్యం, దిలీప్, నాగరాజు, రమణ రైతులు హమాలీలు , బాలయ్య, బిక్షపతి, సిద్ధిరాములు, స్వామి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, జిల్లా నాయకులు మద్దెల రాజనర్స్ నాయకులు జీడి శేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు లక్కం నాంపల్లి మాల మహానాడు ముత్తవరం రామస్వామి మాజీ అధ్యక్షులు దోసల గోపాల్ నాందేడ్ మనోజ్ కుమార్ జీడి మల్లేశం మద్దెల రాజు తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి టాపర్లకు ఘన సత్కారం..

**వేములవాడ,మే,1:ప్రజాజ్యోతి.**వేములవాడ అర్బన్మండలము రుద్రవరం గ్రామంలోతాజాగా వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఊరాడి సునీత రాజిరెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం ఘనంగా సత్కరించారు.గ్రామానికి గర్వకారణంగా నిలిచిన విద్యార్థులను అభినందించడం కోసం... ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పరీక్షలలో 549 మార్కులు సాధించి, టాపర్‌గా నిలిచిన బండారి రాకేష్, 521 మార్కులు సాధించిన తునికి అక్షర మరియు తునికి సిరి చందన, అలాగే 501 మార్కులు సాధించిన పెరుగు దీక్షితలను.విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణే ఈ విజయానికి కారణమని, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించి, రుద్రవరం గ్రామానికి, తమ తల్లిదండ్రులకు మరింత కీర్తిని తీసుకురావాలని కోరారు. చదువుతో పాటు, సామాజిక బాధ్యత కలిగి ఉండాలని ఆమె ఆకాంక్షించారు.వార్డు సభ్యులు అలిపిరి సురేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజు, ఎరుకలి కిషన్, అలాగే బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాడేం శ్రీనివాస్, బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ ఎరుగోక్కుల రమేష్, మాజీ వార్డు సభ్యులు.. తునికి నరేష్ తదితరులు పాల్గొని, విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రశంసలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ వేణుగోపాలస్వామి గరుడోత్సవం

**గంభీరావుపేట మే 1 (ప్రజా జ్యోతి);-** గంభీరావుపేట మండల కొత్తపల్లి శ్రీవేణుగోపాలస్వామి గరుడసేవ మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా సాగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయం నుండి బయలుదేరిన వేణుగోపాలస్వామిని గరుడ సేవపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. గరుడసేవ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె డి సి సి బి మాజీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు శ్రీ వేణుగోపాలస్వామి ని దర్శించుకుని కట్నకానుకస్టమర్పించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. మరియు మరుసటి తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం జరగనుంది. గరుడ సేవ మహోత్సవంలో



పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి మంగళహారతులతో పాటు కట్నకానుకలు సమర్పించారు. . స్వామివారి గరుడ సేవ బ్రహ్మోత్సవాల లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు.

## లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**చొప్పదండి మే 1 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ప్రజా వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘం జిల్లా నాయకులు మారంపల్లి నాగభూషణం అన్నారు. మే డే సందర్భంగా చొప్పదండి పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న ఈ చట్టాల వల్ల ఉద్యోగ,



కార్మికుల హక్కులు నిర్వీర్యం అవుతాయని, పని భద్రత ఉండదని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గంగిపల్లి కుమార్, నాయకులు ఎలిగేటి కృష్ణ హరి, శేఖర్, రవి, రైస్ మిల్ ఆపరేటర్ చంద్రారెడ్డి, ఏం శ్రీనివాస్, కైలాసపతి, వడ్లూరి అంజయ్య, ప్రభాకర్ రెడ్డి, శంకరయ్య, పవర్లూమ్ సంఘం నర్సింగం, కళ్యాణపు శ్రీనివాస్, సత్యనారాయణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




## గర్ల్స్ పాఠశాల విజయ దుందుభి

**వేములవాడ,మే,1:ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణం లోని పి ఎం శ్రీ జెడ్ పీ హెచ్ ఎస్ గర్ల్స్,వేములవాడ పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను. అభినందించిన ప్రధానోపాధ్యాయులు, ఏఏ పిసి. చైర్మన్, పాఠశాల సిబ్బంది.పదవ తరగతి ఫలితాలలో పి ఎం శ్రీ జెడ్ పీ హెచ్ ఎస్ గర్ల్స్,వేములవాడ పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని ప్రధానోపాధ్యాయులు భూక్యా బన్నాజీ పేర్కొన్నారు.. ఈ సంవత్సరము 86 మంది విద్యార్థులు హాజరు అవ్వగా 80 మంది విద్యార్థుల అత్యుతమ మార్కులు సాధించారు అని అన్నారు..93% ఉత్తిర్నత సాధించారాని తెలిపారు.. ఆర్.వైష్ణవి 538 మార్కుల తో ప్రథమ స్థానం సాధించగా, ఇంకా 9 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు 30 మంది 400 కంటే పైగా మార్కులు సాధించారు అని తెలిపారు.. ప్రభుత్వ పాఠశాల లో అన్నీ సౌకర్యాల తో మెరుగైన విద్య ను అందిస్తున్నామని, అందరూ ప్రభుత్వ పాఠశాల లో చేరి బడులను బలోపేతం చేయాలని కోరారు..,ఈ కార్యక్రమం లో విద్యార్థులను సన్మానించి,అభినందించారు,కార్యక్రమం లో ఏ ఏ పి సి చైర్ పర్సన్ అఖిల, ఉపాధ్యాయులు కృష్ణ, హరికృష్ణ, యాదగిరి,మాధవి,రాధిక, సవిత, బాబురాజు. తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మే డే శుభా కాంక్షలు

**వేములవాడ,మే,1:ప్రజాజ్యోతి** మన సమాజ నిర్మాణంలో కార్మికుల శ్రమ, చెమట, త్యాగం అపారమైనది. రైతు నుంచి కార్మికుడు వరకు, కూలీ నుంచి ఉద్యోగి వరకు ప్రతి శ్రమజీవి దేశాభివృద్ధికి వెన్నెముక. వారి కష్టమే సమాజ పురోగతికి పునాది.ఈ మే డే సందర్భంగా ప్రతి కార్మికుడి హక్కులు పరిరక్షించబడాలని, సముచిత వేతనాలు, గౌరవప్రదమైన జీవితం, సామాజిక భద్రత ప్రతి శ్రమజీవికి అందాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.శ్రమకు గౌరవము కార్మికుడికి భరోసా సమానత్వ సమాజ నిర్మాణమే నిజమైన మే డే సందేశం.




కార్మిక లోకానికిజోహార్లు
శ్రమజీవుల ఐక్యత వర్ధిల్లాలి

## సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి



**చొప్పదండి, మే 1( ప్రజాజ్యోతి):** రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, యూరియా రసాయన ఎరువుల వాడకం తగ్గించా లని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతి అన్నారు. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా చొప్పదండి రైతు వేదికలో శుక్రవారం ఆమె రైతులకు పలు సూచనలు ఇచ్చారు. డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శిని మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించి అందరూ భూసార పరీక్షలు చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి చేయాలని, ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత ను, దాని లాభాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు అందరికీ అందుబాటులో ఉండాలంటే రైతులు కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రేష న్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య జ్యోత్స్న, కవిత, సాయి ప్రస న్న, రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి ఫలితాల్లో మెరిసిన జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులు

**చొప్పదండి, మే 1( ప్రజాజ్యోతి):** విద్యా రంగంలో మెరుగైన ఫలితాలు సాధించడం ఒక్కటే విజయానికి మార్గమని భావించే ఈ కాలంలో, క్రీడలతో పాటు చదువులోనూ ప్రతిభ చాటి చదువు, క్రీడలు రెంటిలోనూ రాణిస్తున్నారు చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చ ని నిరూపించారు. ఇటీవల వెలువడిన ఎస్ఎస్సి ఫలితాల్లో వి.సౌమ్య 555 మార్కులు సాధించి అసోసియేషన్ జూనియర్స్ గేమ్స్ టైక్వాండోలో జాతీ యస్థాయిలో గోల్డ్ మెడల్, ఎస్జీఎఫ్ అండర్ 17 ఇయర్స్ రాష్ట్రస్థాయి క్రీడల్లో బ్రాంచ్ మెడల్ సాధించింది. ఎం.డి. అబ్దుల్ 552 మార్కులు, ఏ. అంజలి 528 మార్కులు సాధించగా ఎస్ జి ఎఫ్, అసోసియేషన్ గేమ్స్ లో స్టేట్ లెవెల్ జూనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొన్నారు. శివాని 523 మార్కులు స్టేట్ లెవెల్ ఎస్ జి ఎఫ్ అండర్ 14 ఇయర్స్ సాఫ్ట్ బాల్ పోటీల్లో బ్రాంచ్ మెడల్ సాధించింది. జి. రామ్ చరణ్ 520 మార్కులు సాధించి యస్ జి ఎఫ్ అండర్ 17 ఇయర్స్ స్టేట్ లెవెల్ క్రికెట్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించాడు. వినయ్ 517 మార్కులు స్టేట్ లెవెల్ ఎస్ జి ఎఫ్ అండర్ 14 ఇయర్స్ వాలీబాల్ పోటీల్లో రాణించాడు. పి కాశీ విశ్వనాథ్ టైక్వాండో అసోసియేషన్ గేమ్స్ లో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు. వీరి విజయాలు కేవలం వ్యక్తిగత గౌరవమే కాదని, కుటుంబాలకు, పాఠశాలకు, సమాజానికి గర్వకారణంగా నిలుస్తున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హెచ్ఎం రాజిరెడ్డి, ఉపాధ్యాయు లు పద్మ, శారద, సుధారాణి, సమత, పుష్పలత, శ్రీలత, జలీల్, వీరేందర్, షరీఫ్ పాషా, కుమార్, పిడి కృష్ణ అభినందించారు.

## హిందువుల ఐక్యతే సనాతన ధర్మానికి రక్ష

**జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు**

**రాయికల్, మే 01 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామం లోని సాయిబాబా గుడి ఆవరణలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ (ఆర్ఎస్ఎ స్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవహ గోల్కొండ నాగరాజు మాట్లాడుతూ ప్రతి హిందువు ఐక్యతగా ఉండాలని, సమాజంలో హిందూ సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుకో వడం ఎంతో అవసరమని పిలుపునిచ్చారు. ఈ విషయంలో ప్రమాదకర పరిస్థి తులు కనిపిస్తున్నాయని అన్నారు. పదాల పూర్ణిమ తిరుపతి, ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, కొంగరి సాయికృష్ణ, శ్రీధర్, మదం మల్లేష్, నల్లూరి తిరుపతి, రవి, బట్టు రంజిత్, అమ్ముల మహేష్, కార్తీక్, నితిన్ పాల్గొన్నారు



# ఘనంగా 141వ మేడే వేడుకలు..



**మెట్‌పల్లి, మే 1, ప్రజా జ్యోతి:** పట్ట ణంలోని వెల్లుల రోడ్‌లో జగిత్యాల జిల్లా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 141వ అంత ర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎశమేని గణేష్ మేడే పతాకాన్ని ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్‌తో కలిసి సీనియర్ కార్మికు లను శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. పతాకావిష్క రణ అనంతరం డీజే ఏర్పాటు చేసి కా ర్మికులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఎనిమిది గంటల పని విధానం, సముచిత వేతనం, కార్మిక సంక్షేమం వంటి హక్కులు అనేక త్యాగాల ఫలితంగా సాధించబడినవని గుర్తు చేశారు. కార్మిక సంక్షేమానికి ప్రతీ కగా నిలిచిన మేడే వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను బల హీనపరిచే ప్రమాదం ఉందని, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మి కులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్మికు లకు అందాల్సిన సంక్షేమ పథకాలు పా రదర్శకంగా అమలు కావాలని, అసం ఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మేడే కేవలం వేడుక మాత్రమే కాదని, కార్మిక ఐక్యతకు, హక్కుల పరిరక్షణకు, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతీక అని స్పష్టం చేశారు., హమాలీ సంఘం ప్రతినిధులు, భవన నిర్మాణ కార్మికులు, మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పా ల్గొన్నారు.

## టీ జి డి ఏ అధ్యక్షునిగా డా.అమరేశ్వర్ ఎన్నిక



**మెట్ పల్లి, మే 1, ప్రజా జ్యోతి:** జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా మెట్ పల్లి పట్ట ణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి చెందిన సివిల్ సర్జన్ యం డి డా.అమరే శ్వర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా డా.జైపాల్ రెడ్డి, ట్రెజరర్ గా డా.నవీన్, ఉపాధ్యక్షులుగా డా.చైతన్య సుధ, డా. పవన్, డా.జ్యోత్స్న రాణి లతో పాటు మిగతా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నిక అయిన అధ్యక్షులు డా.అ మరేశ్వర్ మాట్లా డుతూ వైద్యుల సమస్యలపై ప్రత్యేకంగా పోరాడతామని తెలిపారు. ఎన్నికలు స్నేహ పూర్వక వాతావరణంలో జరిగాయని అన్నారు. మన పోరాటం అంత సమస్యల తో అని అందరి సహకారం సూచనలతో ముందుకు వెళ్తామని అన్నారు.

## తాటిపల్లిలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి



**జగిత్యాల రూరల్, మే 1(ప్రజాజ్యోతి):** గ్రామ యువత శారీరక దృఢత్వానికి, క్రీడల్లో రాణించడానికి గ్రామంలో ప్రత్యేకంగా ఒక ఆట స్థలాన్ని కేటా యించాలని కోరుతూ తాటిపల్లి గ్రామ యువకులు శుక్రవారం సర్పంచ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సం దర్భంగా యువకులు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతిభావంతులైన క్రీడాకా రులు ఉన్నప్పటికీ, సరైన మైదానం లేక ఇతర గ్రామాలకు లేదా ఖాళీ ప్రదేశాల కోసం వెతకాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని క్రీడల కోసం కేటాయించి, దానిని అభివృద్ధి చేస్తే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారిస్తారని వారు పేర్కొన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన సర్పంచ్ సానుకూలంగా స్పందించారు. గ్రామ పంచాయతీ పరిధిలో అందుబాటులో ఉన్న స్థలాలను పరిశీలించి, ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ఆట స్థల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘం సభ్యులు మరియు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## అప్పన్న స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ



**జగిత్యాల రూరల్, మే 1(ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలో వెలసిన కలియుగ దైవం శ్రీ అప్పన్న స్వామి ఆలయంలో ప్రతి నెల పౌర్ణమిని, పురస్కరించుకుని నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవా రం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. గ్రా మస్థులు, భక్తుల సహకారంతో ఇకనుండి ప్రతి నెల పౌర్ణమి రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, స్వామి వారి సన్నిధిలో జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలు తమ వంతు సహకారం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. పుట్టినరో జులు, వివాహ వార్షికోత్సవాలు లేదా పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయదలచిన వారు ఆలయ కమిటీని సంప్రదించవచ్చని, ప్రతి నెల పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని, అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించి ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని కోరడమైనది.



## ఆదర్శవంతమైన రక్తదానం

**మెట్ పల్లి, మే 1, ప్రజా జ్యోతి:** అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ తన పుట్టినరోజును సేవా కార్యక్రమంతో ప్రత్యే కంగా జరుపుకున్నారు. విందులు, వినోదాలకు దూరంగా ఉండి, సాటి మనిషికి సహాయం చేయాలనే సంకల్పంతో ఆయన స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. అత్యవసర సమయంలో తన రక్తం ఎవరికైనా ప్రాణదాయ కంగా ఉపయోగపడుతుందనే భావనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అమ్మా చారిటబుల్ ట్రస్ట్ స్థాపన నుంచి పుల్ల శ్రీనివాస్ నిరుపే దలకు నిత్య అన్నదానం, నిత్యావసర సరుకుల పంపిణీ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. శ్రీనివాస్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాత్రి కేయ మిత్రులు ఆగ సురేష్, నరేందర్, తరి రాజశేఖర్, ఉదయ్ కుమార్, కార్తీక్, హరీష్, పవన్, నగేష్‌లు సన్మానించి అభినందించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



**జగిత్యాల రూరల్, మే1 (ప్రజాజ్యో- తి):** మే డే (కార్మిక దినోత్సవం) పురస్క రించుకొని జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా తొలి జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను కొనియాడుతూ వారికి శాలువాలు కప్పి, మిఠాయిలు పంచి మే డే శుభాకాంక్షలు తెలి యజేశారు. రాజేందర్, సురేందర్, మల్లారెడ్డి, కవితా స్వామిరెడ్డి, చెవుల గంగన్న, బాలే రవి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్, మాజీ సర్పంచ్‌లు ఎల్లా గంగానర్సు, రాజన్న, పోచమల్లయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు మరియు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నల్లగొండలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



**కొడిమ్యాల, మే 01,(ప్రజాజ్యోతి- ):** మండలం నల్లగొండ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం పాల్గొ న్నారు. సర్పంచ్ మాలవిక శ్రీకాంత్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు నర్సయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# కొండగట్టు హనుమాన్ జయంతి గోడపత్రిక ఆవిష్కరణ



**మల్యాల,మే 01, ప్రజా జ్యోతి :** జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం లో జరగనున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల గోడపత్రికను స్థానిక ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం ఈఓ ఎస్ అంజనారెడ్డి తో కలసి శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులకు సూచించారు. కొండగట్టు అంజన్న ఆలయంలో పారిశుద్ధ్య కార్మికుల దినసరి వేతనం రూ 295 నుండి 495 కు కొరగానే పెంచినందుకు దేవాదాయ శాఖ కమిషనర్ ఎం హన్మంతరావు కు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా 5 పారిశుద్ధ్య కార్మికుల పోస్టులు మంజూరు చేయాల్సిందిగా అధికారులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు .ఈ నెల 10052026 ఆదివారం నుండి 12052026 మంగళవారం వరకు ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో అంజన రెడ్డి మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా యజ్ఞశాలలో త్రైయాహ్నిక, త్రికుండాత్మక హోమాలు నిర్వహించబడతాయి. అలాగే ఉత్సవ మూర్తికి స్నపన తిరుమంజనం, ప్రత్యేక అభిషేకం, ఊంజల్ సేవ ఘనంగా జరగడానికి గల ఏర్పాట్లను చేసినట్లు ఆయన తెలిపారు. దీక్షామండపంలో హనుమాన్ దీక్షాస్వాములకు విరమణ కార్యక్రమం నిర్వహించబడునని అదేవిధంగా భక్తుల కోసం సమయానుకూలంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ .అంజనారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,సర్పంచ్ ఆది రెడ్డి సిఐ నీలం రవి స్థానాచారి కపిందర్ ,ప్రధాన అర్చక రామకృష్ణ, ఉపప్రధాన అర్చక చిరంజివి,ఏ ఈఓ హరిహర్నాథ్, ఆలయ పర్యవేక్షకులు సునీల్ పాల్గొన్నారు.



## పాఠశాల లో శతశాతం ఫలితాలు

**రాయికల్, మే 01 (ప్రజా జ్యోతి)** ఆలూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి వంద ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ, పాఠశాల 100% ఫలితాలు సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్ల మహేష్, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, సర్పంచ్ భారతపు రాజేష్, సంజీవ్, శేఖర్, హెడ్మాస్టర్ లక్ష్మయ్య, ఉపాధ్యాయులు నరహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మన్నెగూడెంలో వినూత్న కార్యక్రమం

**మే1ప్రజాజ్యోతి**పర్యావరణ పరిరక్షణకు గ్రామ స్థాయిలోనే బలమైన అడుగు వేస్తూ భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో "ఎం.జి.ఎం స్టీల్ బ్యాంక్" ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో గ్రామానికి చెందిన అందే అశోక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామంలోని దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ స్టీల్ బ్యాంక్ను శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉమ్మడి మేడిపల్లి మండలం ఎస్సై శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతరను దృష్టిలో ఉంచుకొని స్టీల్ ప్లేట్లు, గ్లాసులు సమకూర్చడం జరిగింది. యువత ముందుకు వచ్చి గ్రామ ప్రజల్లో చైతన్యం కలిగించాలని పిలుపునిచ్చారు. గల్ఫ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం జరిగే శుభకార్యాలు, ఉత్సవాల వల్ల లక్షల సంఖ్యలో ప్లాస్టిక్ వాడకం జరుగుతోందని, కార్యక్రమం విజయవంతానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అందే అశోక్ను అభినందించారు. కార్యక్రమంలో తేలు రాజేందర్, దుంపాల మనోజ్ రెడ్డి, చ. రవీందర్ రావు, ఎనుగంటి హరీష్, వడ్లకొండ సాగర్, అంకం సృజన్, ఆలయ కమిటీ సభ్యులు వంగరి శ్రీనివాస్, కాలాస్త్రం నరేష్, మగ్గి చంద్రమోహన్, కుంట నరేష్, దానవేణి గంగమల్లయ్య, కథలాపురం గంగాధర్ అలాగే కట్కం నరహరి, వడ్లకొండ గంగాధర్, కట్కం శ్రీనివాస్, దాసరి పరందాం పాల్గొన్నారు.

## శ్రమజీవుల ఐక్యతకు ప్రతీకగా మేడే వేడుకలు

**ముస్తాబాద్, మే 1 ( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో శుక్రవారం రోజు మేడే సందర్భంగా కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని కార్మికులు, యువకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమజీవుల కృషిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కార్మికుల హక్కులు, సంక్షేమం, సమాన వేతనం, భద్రత వంటి అంశాలపై ప్రసంగాలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర అమూల్యమని, వారి సంక్షేమానికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇటిక్యాల మోడల్ స్కూల్‌లో ఉద్యోగావకాశాలు

**రాయికల్, మే 01 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండల పరిధిలోని ఇటిక్యాల మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న చౌకిదార్ (వాచ్మెన్) అసిస్టెంట్ కుక్ పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. ఈ పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థులు తమ అర్హతలను అనుసరించి దరఖాస్తు చేసుకోవచ్చు. చౌకిదార్ పోస్టుకు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత ఉండాలి. అసిస్టెంట్ కుక్ పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సరిపోతుంది. అభ్యర్థులు శారీరకంగా ఆరోగ్యవంతులై ఉండటం తప్పనిసరి కాగా, సంబంధిత పనిలో అనుభవం ఉన్నవారికి, స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను 05052026 లోపు ఇటిక్యాల మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో వ్యక్తిగతంగా సమర్పించాలి. దరఖాస్తుతో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు ప్రతులు, తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, అనుభవ పత్రాలు (ఉంటే) జత చేయాలి. అభ్యర్థుల ఎంపిక ఇంటర్వ్యూ లేదా మెరిట్ ఆధారంగా నిర్వహించబడుతుంది. ఎంపికైన వారు తాత్కాలికంగా నియమించబడతారు. వేతనం మరియు ఇతర నిబంధనలు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అమలు చేయబడతాయి.

## బెస్ట్ వర్కర్"గా నల్ల చిన్న శంకర్ కు సన్మానం



**రాయికల్, మే 01 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన నల్ల చిన్న శంకర్ విశిష్ట గౌరవం దక్కింది. జిల్లా కలెక్టరేట్‌లోని ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను "బెస్ట్ వర్కర్" గా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు.తన విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం కలగలిపి పనిచేస్తూ సహచరులకు ఆదర్శంగా నిలుస్తున్న నల్ల చిన్న శంకర్ ఈ గుర్తింపు పొందడం విశేషం. ప్రభుత్వ పనులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఆయన చూపిన అంకితభావాన్ని అధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఇలాంటి కృషి చేసే ఉద్యోగులు సంస్థ ప్రతిష్టను పెంచడమే కాకుండా ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. సహచర ఉద్యోగులు, గ్రామస్థులు నల్ల చిన్న శంకర్ ను అభినందిస్తూ ఆయన మరింత ఉన్నత స్థానాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

## మే డే పంచాయతీ సిబ్బందికి యూనిఫాం పంపిణీ



**మేడిపల్లి,మే1 ప్రజా జ్యోతి** కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి యూనిఫాం దుస్తులను పంపిణీ చేసిన సర్పంచ్ . కార్మికుల సేవలను గౌరవిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం సత్కార వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మకిలి దాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది పాత్ర కీలకమని, వారి కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. కార్మికుల సంక్షేమానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శితో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సహాయకులు పొన్నం రాజుకు జిల్లా స్థాయి పురస్కారం



**ఎండపల్లి, మే 1, ప్రజా జ్యోతి** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా, ఉపాధి హామీ సహాయకులు పొన్నం రాజయ్యకు ఉత్తమ అవార్డు లభించింది, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన ఉపాధి హామీ సహాయకులు పొన్నం రాజయ్య, ఉపాధి హామీ పనుల్లో జిల్లాలోనే ఉపాధి కార్మికులకు అత్యధిక పని దినాలు కల్పించినందుకు గాను, శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్, సహాయ కార్మిక కమిషనర్, గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్ వారి చేతుల మీదుగా సన్మానించి ,ప్రశంసా పత్రం అందజేశారు, కాగా మండలం నుండి పురస్కారం అందుకున్న పొన్నం రాజయ్యకు,ఆటు అధికారుల నుండి ఇటు గ్రామస్తుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి,

## శేకల్లలో కార్మిక దినోత్సవం వేడుకలు

**బుగ్గారం మే 1(ప్రజాజ్యోతి ):** ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శేకల్ల గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పర్స రమేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాలతో సన్మానించి, వారికి అవసరమైన హ్యాండ్ గ్లౌజులు, ఆప్రాన్లు, శానిటేషన్ కిట్లు పంపిణీ చేశారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే గ్రామం పరిశుభ్రంగా, సక్రమంగా ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు. అదేవిధంగా మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. కూలీలకు మజ్జిగ పంపిణీ చేయడంతో పాటు చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రతిరోజు అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేశారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, సమయానికి నీరు తాగాలని, అవసరమైతే ఓఆర్ఎస్ కలిపి తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. మధ్యాహ్న వేళల్లో బయట తిరగకుండా ఉండాలని కూడా హెచ్చరించారు.ఈ కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ నార్ల బుచ్చయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి సల్ల రజిత, వార్డు సభ్యులు అంజలి, మమత, ఫీల్డ్ అసిస్టెంట్ గంగయ్య, కాంగ్రెస్ నాయకులు నంది తిరుపతి, సుధీర్ సింగ్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పాల్గొని విజయవంతం చేశారు.



ప్రజా జ్యోతి

కరీంనగర్, శనివారం 02-05-2006



## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే...

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

**జగిత్యాలప్రతినిధి,మే1 ప్రజాజ్యోతి:**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మే డే సందర్భంగా జగిత్యాల ఆర్టీసీ బస్ డిపోలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గత ప్రభుత్వ వైఖరి: బీఆర్ఎస్ హయాంలో కార్మికులు సమ్మె చేస్తే నాటి సీఎం కేసీఆర్ డిస్మిస్ చేస్తానని బెదిరించారని, కనీసం చర్చలకు కూడా పిలవకుండా కార్మికులను అవస్థల పాలు చేశారని విమర్శించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఐదుగురు మంత్రుల కమిటీ 24 కార్మిక సంఘాలతో చర్చించి కేవలం మూడు రోజుల్లోనే సమస్యలను పరిష్కరించిందని గుర్తుచేశారు.కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని కార్మికులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు శంకర్ మరియు కార్మిక నాయకులు పాల్గొన్నారు.



## అన్నదానం మించిన దానం లేదు

**సుల్తానాబాద్, మే 1: (ప్రజా జ్యోతి)** సమాజంలో సేవాభావాన్ని పెంపొందించే అత్యుత్తమ మార్గం అన్నదానమని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు అన్నారు.పట్టణానికి చెందిన కందుకూరి పద్మ-ప్రకాశ్ రావు (పెద్దన్న) దంపతుల చిన్న కుమారుడు కందుకూరి సాయి అఖిల్ యూఎస్ఏ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి నివాసితులకు భోజనం అందజేయడంతో పాటు పండ్లు, స్వీట్లు, టవల్స్ పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాధాకృష్ణ, ప్రకాష్‌రావు మాట్లాడుతూ, వ్యక్తిగత వేడుకలను ఆర్భాటంగా కాకుండా అవసరంలో ఉన్నవారికి సహాయం చేసే విధంగా జరుపుకోవడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి సందర్భాల్లో పేదలు, వికలాంగులకు అన్నదానం చేయడం ద్వారా నిజమైన ఆనందం లభిస్తుందని తెలిపారుప్రకాష్ రావు రాజమల్లు, వరప్రదీప్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, రవీందర్, హరికృష్ణ, భాస్కర్, యేల్లె రాజు, సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు రాజ్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.



## కార్మిక దినోత్సవ వేడుకలు

**ముస్తాబాద్, మే 1 ( ప్రజా జ్యోతి):**కార్మిక దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ మోర్రపూర్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కార్మికుల సేవలను స్మరించుకుంటూ వారి హక్కుల పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని పలువురు పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్థులు కార్మికుల శ్రమ సమాజ అభివృద్ధికి మూల స్తంభమని కొనియాడారు. కార్మికుల ఐక్యత, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

**సిపిఎం నేత చెల్పూరి రాము**



**ఇల్లందకుంట మే1(ప్రజాజ్యోతి):** హై మార్క్ ఎఫైర్లలో అమరులైన కార్మికుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మే డే ఉత్సవాల సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ, అమెరికాలోని చికాగో నగరంలో 140 సంవత్సరాల క్రితం కార్మికులు 8 గంటల పని విధానం కోసం శాంతి యుతంగా నిర్వహించిన ఉద్యమంపై పోలీసులు కాల్పులు జరిపి కార్మికులను హతమార్చారని గుర్తు చేశారు. ఆ పోరాటం ప్రపంచ కార్మిక ఉద్యమానికి మార్గదర్శకమైందన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నయా ఉదార విధానాలతో కార్మికుల హక్కులను దెబ్బతీస్తోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం ద్వారా కార్మికులపై శ్రమ దోపిడీ పెరిగి, కార్పొరేట్ శక్తులకు మద్దతు లభిస్తోందన్నారు. . ప్రతి రంగంలో కార్మికులు నష్టపోతున్నారని, అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వంతడుపుల, మల్యాల, శ్రీరాములపల్లి, సీతంపేట, సిరిసేడు, ఇల్లందకుంట గ్రామాల్లో సిఐటియు జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తూరు మల్లయ్య, తిప్పరపోయిన శ్రీకాంత్, జముఖం వెంకన్న, గురుకుల కట్ట స్వామి, రావుల ఎల్లయ్య, సారయ్య, శ్రీనివాస్, తిరుపతి, రమేష్, శీను, సంపత్, లక్ష్మయ్య, కొమరయ్య, రవీందర్, అశోక్, ఐలయ్య, జంపయ్య, రాజు, అనిల్, మొగిలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో ఘనంగా మే డే వేడుకలు




**ముస్తాబాద్, మే 1( ప్రజా జ్యోతి):-** ముస్తాబాద్‌లో మే డే వేడుకలను సిపిఎం ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎర్ర జెండాలను ఎగురవేసి, నినాదాలతో ర్యాలీగా ఊరేగుతూ పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. కార్మికుల ఐక్యతను ప్రతిబింబించేలా కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ఈ కార్యక్రమంలో నాయకులు జెండా ఆవిష్కరణ చేసి, మే డే ప్రాముఖ్యతను వివరించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సముచిత వేతనాలు, మెరుగైన పనివాతావరణం కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని కోరారు.140వ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్మికులు ఐక్యంగా ఉండాలని, తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు కార్మికులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## చార్ధామ్ యాత్రకు వెళ్తున్నవారు జాగ్రత్తలు తప్పనిసరి



**పెద్దపల్లి, ప్రతినిధి మే 1 ప్రజా జ్యోతి** :చార్ధామ్ యాత్రకు వెళ్లే భక్తులు ముందస్తుగా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ సూచించారు. హిమాలయ ప్రాంతాల్లో ఉన్న చార్ధామ్ పుణ్యక్షేత్రాలు సముద్ర మట్టానికి 2700 మీటర్లకు పైగా ఎత్తులో ఉండటంతో తీవ్ర చలి, తక్కువ గాలి పీడనం, ఆక్సిజన్ కొరత వంటి పరిస్థితులు ఉంటాయని ఆయన తెలిపారు. ప్రతిరోజూ శ్వాస వ్యాయామాలు చేయడం, 20-30 నిమిషాల పాటు నడక అలవాటు చేసుకోవడం అవసరమన్నారు. ముఖ్యంగా 55 సంవత్సరాల పైబడిన వారు, గుండె జబ్బులు, ఆస్తమా, రక్తపోటు, మధుమేహం ఉన్నవారు యాత్రకు ముందు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.యాత్ర సమయంలో ప్రతి రెండు గంటలకు ఒకసారి విరామం తీసుకోవాలని, రోజుకు కనీసం 2 లీటర్ల నీరు త్రాగాలని సూచించారు. ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన సమాచార బోర్డులు, ఆరోగ్య కేంద్రాలను గమనిస్తూ మార్గదర్శకాలు పాటించాలని తెలిపారు.ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర దగ్గు, మైకం, వాంతులు, శరీరం చల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని హెచ్చరించారు.గర్భిణీలు, వృద్ధులు, అధిక బరువు ఉన్నవారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 104 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని తెలిపారు.మద్యం, కెఫిన్, నిద్ర మాత్రలు వాడకూడదని, సూచించారు. సరైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటే యాత్ర సురక్షితంగా, సాఫల్యంగా పూర్తవుతుందని డాక్టర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు.

## రోడ్లపై వరి ధాన్యాలు పోయవద్దు



**ఇల్లంతకుంట మే 1(ప్రజాజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల రైతులకు ఎస్సై అశోక్ ఒక విజ్ఞప్తి చేశారు రోడ్లపై వరి ధాన్యం కుప్పలు ఎవ్వరు పోయరాదని అలా పోయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున. రైతులు తాము పండించిన వారి ధాన్యం కుప్పలను కేటాయించిన ఐకెపి సెంటర్లో మాత్రమే ధాన్యం పోసుకోగలరని తెలిపారు. రోడ్లపై పడివున్న బండరాళ్లను ఎస్సై స్వయంగా తీసివేశారు ఎస్ ఐ తో పాటు పోలీసు సిబ్బంది కూడా బండరాళ్లను తీసి శుభ్రం చేశారు

## మైనారిటీ పాఠశాల జిల్లా టాపర్ కి సత్కారం



**జమ్మికుంట, మే1 ( ప్రజాజ్యోతి ):**జమ్మికుంట మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థిని సుష్మస్వరాజ్ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 575 మార్కులు సాధించి మైనారిటీ పాఠశాలలో కరీంనగర్ జిల్లా టాపర్‌గా నిలిచింది. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జగదీశ్వర్, సూపరింటెండెంట్ యమునా ఆమెను శాలువ తో సత్కరించి అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రిన్సిపాల్ అశ్విని, ఉపాధ్యాయులను అధికారులు ప్రశంసించారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్. ఎం నగదు ప్రోత్సాహకం అందజేత



**ఇల్లంతకుంట మే 1(ప్రజాజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల హెచ్. ఎం రేవతి దేవి నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ ర్యాంకులు సాధించిన బి. వర్షిణి కి పది వేల రూపాయల నగదు బహుమతి తో పాటు పాఠశాలలో 500 మార్కులకు పైగా సాధించిన మరో నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏఏపిసి చైర్మన్ యం. లీలా, కనకరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## వివాహవేడుకకు హాజరైన మాజీ ఎం ఎల్ ఏ

**ఇల్లంతకుంట మే 1(ప్రజాజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల బుచ్చిరెడ్డి కూతురు రమ్య మహేష్‌ల వివాహానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన మానకొండూర్ మాజీ శాసనసభ్యులు: రసమయి బాలకిషన్

## ఉపాధిహామీ కూలీలకు ఓ ఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**గంభీరావుపేట మే 01(ప్రజా జ్యోతి)**గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో శుక్రవారం బంజర చెరువులో ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు వేసవిలో ఎండలు ఉండటం వల్ల ఎనర్జీ కోసం ఓ ఆర్ ఎస్ పాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. అరుణ గంగ సాయవ్వ రాజారాం రామచంద్ర రెడ్డి దేవి మహేష్, జమున లక్ష్మి హామీ కూలీలు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలి

**అదనపు కలెక్టర్ డి. వేణు***
**శ్రామిక హక్కులు పోరాటాల ఫలితం***



**పెద్దపల్లి, ప్రతినిధి మే-01 ప్రజా జ్యోతి;** కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలని అదనపు కలెక్టర్ డి. వేణు అన్నారు.శుక్రవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ డి. వేణు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా *అదనపు కలెక్టర్ డి. వేణు మాట్లాడుతూ* మే డే సందర్భంగా అన్ని ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి శాఖలో పనిచేసే ఉద్యోగులందరూ శ్రామికులేనని, మనందరం శ్రమజీవులమేనని పేర్కొన్నారు.శ్రామిక హక్కులు, ప్రయోజనాలు పోరాటాల ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు. 1886లో చికాగోలో జరిగిన ఉద్యమాల అనంతరం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఏర్పడిందని చెప్పారు. భారతదేశంలో 1923 నుండి మే డే వేడుకలు నిర్వహిస్తున్నామని వివరించారు.ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కార్మికులకు కూడా ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చూడాలని సూచించారు.కనీస వేతనాల చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని, జిల్లాలోని సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్, ఎన్‌టీపీసీ, కేశోరం వంటి పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమం అనంతరం మే డే పురస్కారాలను కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ వెంకటరమణ, జిల్లా సహాయ కార్మిక అధికారి మొహమ్మద్ రఫీ, జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి,సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ప్రతిభను ప్రశంసించిన మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి, మే 01 (ప్రజాజ్యోతి)**మండలంలోని బేగంపేటలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో చూపిన ప్రతిభ పట్ల మంత్రి శ్రీధర్ బాబు ప్రశంసించారు. పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించిన పట్ల ఆయన హర్షణ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 554 మార్కులు సాధించిన బేగంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శ్రీమంతుల పూర్ణచందర్ తో పాటు పాఠశాల టాపర్లుగా నిలిచిన ఇల్లందుల రాంచరణ్ 536 కొట్టే లాస్యల 531లను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. వారి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు దాసరి శివ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడానికి కృషి చేస్తున్నాం

**గంగాధర మే 01: (ప్రజా జ్యోతి):** చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సముద్రాల కవితకిషన్ గృహప్రవేశం కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో రెండేళ్లలోనే అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. కురిక్యాల గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని 208 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 95 మంది లబ్ధిదారులు సొంత ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేసినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కదారి రేణుక, కాంగ్రెస్ నాయకులు మేర్జ కొండయ్య, దోర్నాల అర్చన తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కుర్మా జయంతి



**వేములవాడ,మే,1:ప్రజాజ్యోతి**.వైశాఖ పూర్ణిమా శ్రీకూర్మజయంతి శ్రీమహావిష్ణువు దశావతారములలోకూర్మావతారంరెండవది .ఈ అ వతారంలోరాక్షససంహారములాంటివి, దుష్ట శిక్షణ శిష్టరక్షణ లాంటి విలేకపోయినా,ఒ కవిశిష్టప్రయోజనం కోసం అవత రించినదే ఈ కూర్మావతారంపూర్వముదేవతలు "దూర్వాస మహర్షి" శాపముతొ దానవులచే జయించబడి రాజ్యాన్ని పోగొట్టు కొని అసురుల వేధింపులకు తా ళలేక ఇంద్రాది దేవతలు బ్రహ్మతో కలిసి "శ్రీ మహావిష్ణువు"నిప్రార్థించారు. కరుణాంతరంగుడైన "శ్రీహరి" అమృతోత్పాదన యత్నాన్ని సూచించాడు. ఆ మేరకు "ఇంద్రుడు" దానవులను కూడా సాగర మథ నానికి అంగీకరింపజేశాడు. దేవదానవులు "మందరాన్ని" కవ్వంగా తెచ్చి "వాసుకి"ని తాడుగా చేసుకున్నారు. పాముకు విషం తలభాగంలో ఉంటుంది. అది మృత్యు స్వరూపం. రాక్షసులు తామసులు, తమస్సు పాపభూయిష్ఠం. దాన్ని అణచివేస్తే తప్ప లోకంలోనైనా, మనసులోనైనా ప్రకాశం కలగదు. అందుచేత శ్రీహరి రాక్షసుల్ని మృత్యు స్వరూపమైన వాసుకి ముఖంవద్ద నిలిపాడు. మథనంలో బరువుగా ఉండి కింద ఆధారం లేకపోవడంతో పర్వతం సముద్రంలో మునిగిపోయింది. అప్పుడు శ్రీహరి బ్రహ్మాండాన్ని తలపించే పరిమాణంలో సుందర "కూర్మ" రూపంలో మహావిష్ణువు అవతరించాడు. పాలసముద్రంలో మునిగిపోయిన మందర పర్వతాన్ని పైకెత్తి తన కర్పరంపై నిలిపాడు. ఇది కూర్మావతార కథగా ప్రసిద్ధికెక్కినది.అవసరం లేనప్పుడు ఇంద్రియాలను విషయ సుఖాలనుంచి మరల్చగలగడమనే "స్థితప్రజ్ఞ"కు, బహిర్ముఖ ప్రవృత్తి నిలుపుచేసుకొని, అంతర్ముఖ ప్రవృత్తిలోనికి వెళ్ళగలిగే "చిత్తవృత్తి"కి కూర్మం ప్రతీక.



## చెరువుల పనుల్లోలో కేంద్రం వాటా 50% ఉంది

**ప్రతాప రామకృష్ణ బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.**

**వేములవాడ,మే,1:ప్రజాజ్యోతి.** నాంపల్లి చెరువు సుందరీకరణ శంకుస్థాపన కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ పిలవక పోవడాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ తప్పు పట్టారు ప్రోటోకాల్ ప్రకారం బండి సంజయ్ ని పిలిచేది ఉండగా కేంద్ర ప్రభుత్వం అమృత్ తు ల్ నిధులు 50శాతం పనులకు ఇ చ్చినప్పటికీపిలవకపోవడంఅనేది శోచనీయం అన్నారు శుక్రవారం రోజున రామకృష్ణ వేములవాడలో మాట్లాడుతూ రెండు కోట్ల 70 లక్షల రూపాయల వ్యయంతోచేపట్టనున్నఈపనులకుసగంనిధులనుకేంద్రంమంజూరు చేసిందన్నారు ప్రోటోకాల్కువిరుద్ధంగావ్యవరించిన వైనంపై చీఫ్ సెక్రటరీ కలెక్టర్ కు పిర్యాదుచేస్తాముువిచారణజరిపిబాధ్యులపైచర్యతీసుకోవాలనిఅన్నారు ఇటువంటి సంఘటన లు పునరావృతం కాకుండా చూడాలి అభివృద్ధి జరగాలి అంటే కలిసి పనిచేయడం తో జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమం లో ము నిసిపల్ కౌన్సిలర్ లు బి జె పి నా యకులు పాలుగోన్నారు

## బోదనేతర సిబ్బంది బదిలీలకు ఆన్‌లైన్ దరఖాస్తులు:

**జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద**



**పెద్దపల్లి ప్రతినిధి, మే 01 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న బోదనేతర సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం మరియు డైరెక్టర్, పాఠశాలల విద్య, తెలంగాణ, హైదరాబాద్ గారి ఉత్తర్వుల మేరకు బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సిబ్బంది సర్వీస్ వివరాలు, ఖాళీల జాబితాను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపించినట్లు ఆమె పేర్కొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిన వివరాలను పరిశీలించుకుని, నాలుగు సంవత్సరాలు పూర్తి చేసి తప్పనిసరి బదిలీకి అర్హులైన సిబ్బంది నిర్ణీత షెడ్యూల్ ప్రకారం **మే 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రత్యేక కేటగిరీకి చెందిన సిబ్బంది సంబంధిత ధృవపత్రాలను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని ఆమె కోరారు. కావున జిల్లాలోని బోదనేతర సిబ్బంది అందరూ నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, బదిలీ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద ఆ ప్రకటనలో సూచించారు.

## కొనుగోలు కేంద్రంలో అదనపు కలెక్టర్ పరిశీలన



**గంభీరావుపేట మే -01(ప్రజా జ్యోతి-);** గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి.. పలు సూచనలు చేశారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. మిల్లులో అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. వెంట తహసీల్దార్లు మారుతి రెడ్డి, పాల్గొన్నారు.

## కార్మికులు హక్కులను కాపాడుకోవాలి

**ఇల్లంతకుంట మే 1(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు పయ్యావుల మల్లేశం, ఎర్రబాబు జెండ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య మాట్లాడుతు ఉత్పత్తి రంగంలో భాగమై దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికుల రెక్కల కష్టం, వారి త్యాగాలు అమూల్యమైనవని కొనియాడారు చారిత్రాత్మక మే డే స్ఫూర్తితో సబ్బండ కులాల కర్షక కార్మికుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను, ఆదర్శవంతమైన పారిశ్రామిక విధానాలను అమలు కావాలని అన్నారు సింగరేణి, ఆర్టీసీ, భవన నిర్మాణ రంగం సహా పలు రంగాలకు చెందిన కార్మికులు, ఆటో డ్రైవర్లు, దినసరి కూలీలు, మేడే శుభాకాంక్షలు తెలిపారు వసంత జితేందర్ గౌడ్, స్వప్న కరుణాకర్ రెడ్డి, అనిల్, లింగంపల్లి అనిల్, రవి,పాల్గొన్నారు.



# రేపు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సభలు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే - 01 ప్రజాజ్యోతి)** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 2 వ తేదీన శనివారం జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 2 వ తేదీన శనివారం నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభను ఏర్పాటు చేయాలని సూచించారు. మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం గారి సందేశం వినిపించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు, సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని, లబ్ధిదారుల పేర్లను చదవాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పాలని తెలిపారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న వాటిపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి గరుడోత్సవం



**గంభీరావుపేట మే 1 (ప్రజా జ్యోతి ) ;** గంభీరావుపేట మండల కొత్తపల్లి శ్రీవేణుగోపాలస్వామి గరుడసేవ మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా సాగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయం నుండి బయలుదేరిన వేణుగోపాలస్వామిని గరుడ సేవపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. .గరుడ సేవ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళహారతులతో పాటు కట్న కానుకలు సమర్పించారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొని భక్తులకు గ్రామంలోని వివిధ స్వచ్ఛంద సంఘాలు నీటి సౌకర్యంతో పాటు మజ్జిగ ప్యాకెట్లు మరియు అందజేశారు.. స్వామివారి గరుడ సేవ బ్రహ్మోత్సవాల లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు.

## అక్షర విద్యార్థులకు అభినందనల వెల్లువ

**నగదు పురస్కారం అందజేసిన ఎమ్మెల్యే...**




**రామడుగు, మే 01(ప్రజా జ్యోతి)** పదవ తరగతి ఫలితాలలో నియోగ వర్గం టాపర్లుగా నిలిచిన రామడుగు మండలం గోపాలరావుపేట అక్షర పాఠశాల విద్యార్థులను శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి మార్గం ఎంచుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అలాగే నియోజకవర్గ టాపర్ గా నిలిచినటువంటి కొలిపాక మధుమిత(589) ను ఎమ్మెల్యే సత్యం శాలువాతో సన్మానం చేసి పదివేల నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మురళీధర్,రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**రామడుగు, మే 01(ప్రజా జ్యోతి)** ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సర్పంచ్ శైలజ అశోక్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామ పంచాయతీ లో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యం లో వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ గనుకొండ శైలజ అశోక్ కుమార్ ప్రారంభించారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బి కళ్యాణ్ మాజీ సర్పంచ్ జి .అశోక్ కుమార్ ,ఉప సర్పంచ్ చిరుత అన్నయ్య , 1వార్డు సభ్యులు పర్లపల్లి సురేష్ కొత్త రమ్య అనిల్, ఎం తిరుపతి శ్రీధర్, రమేష్ మార్కెటింగ్ మేనేజర్ కర్ణాకర్,ఇంచార్జ్ రఘు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మేడే వేడుకలు






**కోనరావుపేట,మే.01(ప్రజాజ్యోతి)** కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడే వేడుకలు సిపిఐ(ఎం) పార్టీ నాయకులు, సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొనరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మేడే వేడుకలు కార్మిక సంఘాలు, అనుబంధ సంఘాలు, పలు రాజకీయ పార్టీల నాయకులతో కలసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం), సిఐటియూ నాయకులు ఎర్రవెల్లి నాగరాజు, జవ్వాజి విమల, ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై కలిసి పోరాడుదాం అన్నారు. లేబర్ కోడ్స్ అమలవుతే కార్మికులు సంఘటితంగా పోరాడే హక్కు, సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, ఉద్యోగ భద్రత, అనేక కార్మికుల సౌకర్యాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటంతోనే సాధ్యమని పేర్కొన్నారు. పాలక వర్గాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు.కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి. కార్మికుల శ్రమను ప్రభుత్వాలు, యాజమాన్యాలు గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాసం సురేష్, హమాలీ కార్మికులు ఎగదండి లక్ష్మణ్, కాయతి కరుణాకర్, ఎర్రవెల్లి అశోక్, సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, ఉప సర్పంచ్ సాయి, వార్డు సభ్యులు, కార్యదర్శి అభిలాష్, మాజీ సర్పంచులు, కచ్చకాయల బాలరాజు ,ఉప్పల శంకర్, నాయకులు కచ్చకాయల మహేష్, మాసం సుమన్, కాశవేని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

**ఎర్ర తోరణాలతో ఎరుపెక్కిన కాల్వ శ్రీరాంపూర్**

**కాల్వ శ్రీరాంపూర్ మే 1 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు. అన్ని గ్రామాల్లో అంతర్జాతీయ శ్రామిక దినోత్సవాన్ని. ఏఐటిసి .సిఐటియు . ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా. నిర్వహించారు. ప్రధాన రహదారుల గుండా. భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండా పాటలతో ప్రధాన రహదారులని మారు మోగాయి. అనంతరం ఎర్రజెండాలను ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. హమాలీ కార్మికులు. రైతులు ... మాజీ ప్రజా ప్రతినిధులు. తదితరులు. పాల్గొన్నారు.



## మడలేశ్వర స్వామి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్.

**కొనరావుపేట,మే01(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో శ్రీ సీతలాదేవి మడలేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పాల్గొన్నారు..స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం కమ్మరిపేట తండా లో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, సర్పంచులు స్వామిదాస్, డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు బండ నరసయ్య యాదవ్,గొట్టే రుక్మిణి,పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

**రామడుగు, మే 01 ( ప్రజా జ్యోతి)**

రామడుగు మండలం మోతే గ్రామంలో జరుగుతున్నటువంటి శ్రీశ్రీశ్రీ అలివేలు మంగ, పద్మావతి సామెత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామ సర్పంచ్ బత్తిని భవాని ప్రవీణ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఊకంటి చంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దర్శనాల మునిందర్, నాయకులు నేరెళ్ల సంపత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో ఉపాధి అవకాశాలు



**గంభీరావుపేట, మే 01(ప్రజా జ్యోతి):** షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో మజీద్ అవసరాలు తీర్చడమే కాకుండా స్థిరమైన ఆదాయం ఏర్పడి స్థానికులకు ఉపాధి అవకాశాలు కలుగనున్నట్లు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని శుక్రవారం రోజున జామా మస్జిద్ ఆవరణలో రూ. 90 లక్షలతో నిర్మించ తలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మస్జిద్ అనేది కేవలం ప్రార్థన స్థలం మాత్రమే కాకుండా, సామాజిక మరియు మతపరమైన కార్యక్రమాల కేంద్రంగా కూడా ఉంటుందని అన్నారు. అందుకే కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. కాంప్లెక్స్ నిర్మాణం ద్వారా మస్జిద్ సంబంధించిన ఖర్చులు, నిర్వహణ మరియు ఇతర సేవా కార్యక్రమాలకు ఉపయోగపడి నిరంతర ఆదాయం లభిస్తుందని వివరించారు. కాంప్లెక్స్ నిర్మాణానికి గాను వక్ఫ్ బోర్డు నుండి రూ.50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నిధుల మంజూరు కి సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మైనారిటీ వ్యవహారాల మంత్రి అజారుద్దీన్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం లేకుండా ఇలాంటి అభివృద్ధి పనులు సాధ్యం కావని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ఉందని, వక్ఫ్ ఆస్తులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా మత సంస్థలను బలోపేతం చేయడంతో పాటు సమాజ ఆర్థికస్థితినిమెరుగుపరచడానికి కృషి చేస్తున్నట్లు, ఇలాంటి ప్రాజెక్టులు భవిష్యత్ తరాలకుఉపయోగపడతాయని వెల్లడించారు. ఆరు నెలల లోపు నిర్మాణపు పనులు పూర్తికానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ నాయకులు మహ్మద్ మహబూబ్ అలీ, సయ్యద్ గాజీద్దీన్ జుబేర్, మహ్మద్ యాహ్యా అస్లం, హమీదుద్దీన్ ఖాలిద్, సయ్యద్ నజ్ముద్దీన్, మహ్మద్ వకీల్ మౌలవి, సయ్యద్ అసఫ్ అలీ సాదాత్, సయ్యద్ హాషిమీ యాసిన్ హుస్సేన్, మహ్మద్ షోయబ్, మహ్మద్ తాహిర్, మహ్మద్ రహీముద్దీన్, మహ్మద్ అజ్మద్దీన్, మహ్మద్ ఆమిర్, మహ్మద్ అర్మాన్, మహ్మద్ తురాబ్ తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా మారుతున్న ప్రపంచంలో డిజిటల్ అక్షరాస్యత ఎంతో అవసరం



**మంథని, మే 01 (ప్రజాజ్యోతి):**వేగంగా మారుతున్న ప్రపంచంలో డిజిటల్ అక్షరాస్యత ఎంతో అవసరమని గుర్తించి, గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న "సూపర్ సమ్మర్" కంప్యూటర్ వేసవి క్యాంప్ ను మంత్రి శ్రీధర్ బాబు సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.
టిఫైబర్ సంస్థ, సూపర్ టీచర్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిరం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాలలో శిక్షణ అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను మంత్రి పరిశీలించారు. కంప్యూటర్ ప్రాథమిక నైపుణ్యాలు, ఏఐ భావనలు, రోబోటిక్స్ అనువర్తనాలలో విద్యార్థులు సాధించిన పురోగతిని అభినందించారు.గ్రామీణ ప్రాంతాలకు సాంకేతిక విద్యను చేరువ చేయడంలో టిఫైబర్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని మంత్రి పేర్కొన్నారు. రోబోటిక్స్ విభాగంలో విద్యార్థులు రూపొందించిన మూన్ ల్యాండర్ నమూనాను మంత్రికి వివరించారు. అంతరిక్ష పరిశోధనలో మూన్ ల్యాండర్ ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించగా మంత్రి అభినందించారు. డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.ప్రస్తుతం మంథని నుంచి సుమారు 70 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొంటుండగా, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొత్తం 351 మంది విద్యార్థులు ఈ నెల రోజుల కార్యక్రమంలో నమోదు చేసుకున్నారన్నారు. రామగుండం, పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతాలలో వారం రోజుల చొప్పున శిక్షణా తరగతులతో ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నారు.



## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి)** రాచర్ల గుండారంలో గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉపాధి హామీ కార్మికులు మే డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు గ్రామానికి చెందిన స్వామి ఆధ్వర్యంలో ఉపాధి కార్మికులు అందరూ కలిసి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు

## నూతన మున్సిపల్ కమిషనర్ గా నాగరాజు



**చొప్పదండి, మే 1 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపల్ నూతన కమిషనర్ గా కీర్తి నాగరాజు నియమితులయ్యారు. ప్రస్తుతం పని చేస్తున్న మనోహర్ రాయికల్ కు బదిలీ అయ్యారు. గతంలో చొప్పదండి కమిషనర్ గా పనిచేసి రాయికల్ బదిలీ అయిన నాగరాజు తిరిగి చొప్పదండికి కమిషనర్ గా బదిలీ అయ్యారు. కమిషనర్ నాగరాజును మున్సిపల్ చైర్ పర్సన్ వద్లూరి సరిత, మున్సిపల్ అధికారులు, సిబ్బంది అభినందించారు.



## జడ్‌పీహెచ్ఎస్ టాపర్లకు సన్మానం

**సుల్తానాబాద్, మే 1:** (ప్రజా జ్యోతి) పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకొచ్చారు. 500కు పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా గరిగంటి అనుశ్రీ 535 మార్కులతో ప్రథమ స్థానం, కంకణాల తేజస్విని 530 మార్కులతో ద్వితీయ స్థానం, మహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ 522 మార్కులతో తృతీయ స్థానం, అనవేని సిరి 515 మార్కులతో నాలుగో స్థానం సాధించారు. వీరిని గ్రామ సర్పంచ్ కర్రే కవిత కుమారస్వామి, ఉపసర్పంచ్ వడ్లకొండ వివేక్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాధ, వార్డు సభ్యుడు మాచర్ల అశోక్ తదితరులు శాలువాలతో సన్మానించారు.మొదటి స్థానం సాధించిన విద్యార్థికి రూ.1000, రెండో మూడో స్థానాలు పొందిన విద్యార్థులకు రూ.500 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్రే కవిత కుమారస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం ఎంతో గర్వకారణమని, ఇటువంటి ప్రతిభావంతులను ఉన్నత విద్యకు ప్రోత్సహించడం సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాలకు ఎదిగిన పూర్వ విద్యార్థులు కూడా తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో విశ్వాసం పెంచాలని, బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్ (తెలుగు), సాత్విక, తిరుమలేష్, పోలు శ్రీనివాస్, చుక్క మొగిలి, ఊటుకూరి కుమార్, 65006800 ఇల్లందుల పుష్పలత, శ్రీమతి మద్దెల లావణ్య, శ్రీమతి మేఘన, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తాం

**మంథని, మే 01 (ప్రజాజ్యోతి):** మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమాలను బలోపేతం చేస్తామని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అన్నారు. మే డే వేడుకలను సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మంథని గాంధీచౌక్ లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ చికాగో అమరవీరుల స్ఫూర్తితో వచ్చిన 8 గంటల పని దినాలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం మంగళం పాడుతూ కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కి కార్మికులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందన్నారు. కార్మికులు 12 గంటలు పనిచేయాలని బానిస వెట్టి చాకిరి వ్యవస్థలోకి నెట్టేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. సురేష్, గోవింద్, మల్లేష్, చందు, గట్టయ్య, జంపయ్య, పోచమ్మ, భాగ్య, సుక్కమ్మలు పాల్గొన్నారు

## బుద్ధుని బోధనలు సమాజానికి స్ఫూర్తి



**ఎల్లారెడ్డిపే మే 1 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తెలంగాణ వివేక రచయితల సంఘంఅధ్యక్షుడు ఆధ్వర్యంలో బుద్ధ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వివేక రచయితల సంఘం మండల అధ్యక్షుడు వాసర వేణి పరశురాములు మాట్లాడుతూ రాజ కుటుంబంలో జన్మించిన గౌతమ బుద్ధుడు సమాజంలో జరుగుతున్న విషాద సంఘటనలను చూసి చలించి కుటుంబాన్ని విడిచి అడవుల్లో తపస్సు చేసి జ్ఞానోదయం పొందిన మహనీయుడని ఆయన బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకం డాక్టర్ వాసర వేణి పరుశురాములు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేటలో తెలంగాణ వివేక రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన బుద్ధిని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించాడు. ఈ సందర్భంగా డాక్టర్ పరుశరాములు మాట్లాడుతూ బుద్ధుడు క్రీస్తుపూర్వం 563 లో శుద్ధోదనుడు ,మాయాదేవి దంపతులకు జన్మించారు ప్రపంచానికి అష్టాంగ మార్గాన్ని బోధించిన బుద్ధుడు సరైన దృష్టి సరైన మాట సరైన కర్మ, సరైన సంకల్పం, సరైన జీవనం, స్మృతి ,ధ్యానం వంటి మార్గాలను చూపించి మానవాళికి శాంతి సందేశాన్ని అందించాలని పేర్కొన్నాడు .ఈ కార్యక్రమంలో దుంపేట రమేష్ ,బాలా గౌడ్ , నరసయ్య ,మామిళ్ల కనకయ్య, సాయి కృష్ణ ,నవనీత్, ముఖేష్ ,కన్న తదితరులు పాల్గొన్నారు.

## "శ్రామిక శక్తి అవార్డు" అందుకున్న కోట రవీందర్



**రామగిరి, మే 01 (ప్రజాజ్యోతి)** :మే డే సందర్భంగా కార్మిక రంగంలో విశిష్ట సేవలందించిన సింగరేణి కార్మిక నేత కోట రవీందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక "శ్రామిక శక్తి అవార్డు"కు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. సుదీర్ఘకాలంగా సింగరేణిలో సేవలందిస్తూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న రవీందర్ రెడ్డి, కార్మిక నేతగా ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ గౌరవాన్ని ప్రదానం చేయడం విశేషం. అవార్డు అందుకున్న అనంతరం కోట రవీందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తనకు ప్రోత్సాహం అందించిన రాష్ట్ర మంత్రివర్యులు dhuddill శ్రీధర్ బాబు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుద్దిళ్ళ శీను బాబు, ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతూ, భవిష్యత్తులో మరింత సేవలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే తనకు మద్దతుగా నిలిచిన ఐఎన్‌టీయూసీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఈనాడు విలేఖరి ఆకస్మిక మృతి



**తిమ్మాపూర్ మే 1 (ప్రజాజ్యోతి) :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన బొజ్జ రాజకుమార్ ఈనాడు విలేకరి శుక్రవారం ఎల్ఎండి లోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు బావిలో నుండి తీసి పోస్టుమార్టం కొరకు కరీంనగర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపించారు. కుటుంబ కలహాలలే మృతికి గల కారణామా పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని ఎల్ఎండి పోలీసులు తెలిపారు.

## శ్రమజీవులే సమాజానికి వెన్నెముక:



**కరీంనగర్ బ్యూరో, మే 1( ప్రజాజ్యోతి )** కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన "మే డే" వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు.సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అమూల్యమని, ముఖ్యంగా పారిశుధ్య కార్మికుల కష్టంతోనే నగరం పరిశుభ్రంగా, ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారని పేర్కొన్నారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, అదనపు కలెక్టర్ తానాజీ వాకడే కలిసి పలువురు ఉత్తమ ఉద్యోగులు, కార్మికులను శాలువాలతో సత్కరించి అవార్డులు అందజేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మున్సిపల్ కార్మికులకు నగరపాలక సంస్థ ద్వారా రూ.30 లక్షల ప్రమాద భీమా కల్పిస్తున్నామని మేయర్ స్పష్టం చేశారు. ఇటీవల ప్రమాదానికి గురైన ఎలక్ట్రిసిటీ కార్మికుడి చికిత్స ఖర్చును కూడా పాలకవర్గం భరించిందని తెలిపారు.కార్యక్రమంలో కార్మిక, ఉపాధి, ఉత్పత్తి పరిశ్రమల శాఖల అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మే 'డే' స్ఫూర్తితో ఉద్యమించాలి



**కరీంనగర్ కలెక్టరేట్, మే 1( ప్రజాజ్యోతి )** నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై,హక్కుల సాధనకై, అణచివేత, నిర్బంధం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా అసమానతలు లేని, దోపిడీ లేనీ నవ సమాజంకై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున కోతి రాంపూర్ లోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్ ఎదుట 140 వ మేడే సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ బానిసత్వానికి,శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా సమసమాజ నిర్మాణం కోసం, ఆర్థిక అసమానతలులేని రాజ్య స్థాపన కోసం కార్మిక వర్గం ఐక్యం కావాలన్నారు. పెట్టుబడు దారులు, కార్పొరేట్ శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాలన్నారు. స్వాతంత్రానికి పూర్వం కొట్లాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి, కార్మికులకు కట్టు బానిసలు చేసే నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు అయ్యే వరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు.కార్మిక అనుకూల చట్టాలను నిలబెట్టుకుంటూనే మరిన్ని సౌకర్యాలు కొరకు ఉద్యమించాలన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ఫాసిస్ట్ స్వభావంతో దాడి చేస్తుందన్నారుక నీస వేతనాలు సవరించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. అమరవీరుల రక్త తర్పణ తో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం కు బదులు 12 గంటల పని దినం చట్టం చేసిందన్నారు. ఈ కార్మిక వ్యతిరేక చట్టాలను దేశంలో ఉన్న కోట్లాది కార్మిక వర్గం తిప్పికొట్టాలన్నారు. దేశంలో మతోన్మాదం తీవ్రంగా ప్రబలుతుందని ఇది ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుందని, అమెరికా యుద్ధం ప్రజలను చైతన్యం చేయాలన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, గుడి కందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునుటి శ్రీనివాస్, జి. రాజేశం, డి నరేష్ పటేల్ జిల్లా నాయకులు గజ్జల శ్రీకాంత్, పుల్లెల మల్లయ్య, పున్నం రవి, కాంపెల్లి అరవింద్ ,కవ్వంపల్లి అజయ్, ఆకాష్, శివ, చెలికాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీ గా పదోన్నతి పొందిలన వెంకటేశ్వర్లు ను అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే 1 (ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖలో చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఈసందర్భంగా శుక్రవారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లు ని అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**వేములవాడ మే 01 (ప్రజాజ్యోతి )**వేములవాడ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు ఈ పథకం ద్వారా అనేక మంది నిరాశ్రయులకు సొంత ఇల్లు నిర్మాణం చేసుకోవడం ఆనందకరమని ఆయన అన్నారు..

## కార్మికుల హక్కుల సాధనకు మే డే స్ఫూర్తి:



**కరీంనగర్ కలెక్టరేట్, మే 1(ప్రజాజ్యోతి )**ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో శుక్రవారం మే డే వేడుకలు నిర్వహించారు. టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు టీఎన్‌టీయూసీ మాజీ పట్టణ అధ్యక్షుడు సానాది ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక శక్తిని ఏకం చేసిన రోజు మే డే అని పేర్కొన్నారు. దోపిడీ, బానిస బ్రతుకులకు స్వస్తి పలికి కార్మిక హక్కుల సాధనకు మార్గం చూపిన చారిత్రాత్మక దినమని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ ప్రపంచ కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం, పార్లమెంట్ మాజీ జనరల్ సెక్రటరీ నాగుల బాలగౌడ్, పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం, బీసీ సెల్ మాజీ కార్యదర్శి ఇట్ట మల్లేశం, పట్టణ మాజీ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్, పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి లొంక భాస్కర్ శర్మ, కళ్యాడపు నరేష్, సాధినేని ప్రభాకర్, ఆకుల కాంతయ్య, పెరుమాండ్ల సతీష్‌గౌడ్, బి. రాజేంద్రం, సానాది మానస, కీర్తి కనకయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల మే డే వేడుకలు



**రామగిరి, మే 01 (ప్రజాజ్యోతి)** :మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగిరి మండలం కల్వచర్లలో భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం ఆధ్వర్యంలో 141వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1886లో చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. "మే డే వర్ధిల్లాలి" నినాదాలతో వారికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్మిక వర్గం పోరాట ఫలితంగా సాధించిన 8 గంటల పనిదినం వంటి ప్రాథమిక హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉందని ఈ సందర్భంగా చిలువేరు స్వామి స్పష్టం చేశారు. సమైక్యతే శక్తి అని, కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె షరీఫ్, కుసుమ సురేష్, వెంగళ రాములు, బైరి శంకర్, తన్నీరు విష్ణువర్ధన్, రోశయ్య, అంజయ్య, సంతోష్ పాల్గొన్నారు.

## కనగర్తి లో వేణుగోపాల స్వామి రథోత్సవం.



**కొనరావుపేట,మే.01(ప్రజాజ్యోతి)**కొనరావు పేట మండలం కనగర్తి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించిన అనంతరం స్వామివారిని అలంకరించిన రథంపై ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామ వీధుల నుండి సాగిన రథోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు మహిళలు హారతులు పట్టి స్వామివారిని భక్తితో ఆరాధించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామి దాస్, కొనరావుపేట మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపటి భూమిరెడ్డి, గ్రామ పెద్దలు యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే



**తిమ్మాపూర్ మే1 (ప్రజాజ్యోతి )**
10వ తరగతి పరీక్షలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన మానకొండూర్ మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాల విద్యార్థులకు మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ అభినందించారు. తనను కలవడానికి శుక్రవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజా భవన్ కు విచ్చేసిన సదరు విద్యార్థులను అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు జ్యోతిబా పూలే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన...



**కొనరావుపేట, మే.01(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సిరిసిల్లలోని కాత్యాయని కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ తెలిపారు. ఇందులో ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంటికి సంబంధించిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, వార్డు సభ్యులు పరశురాములు, పాలకవర్గం పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## రేణికుంటలో ఘనంగా కార్మిక దినోత్సవం



**తిమ్మాపూర్ మే 1 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో కార్మిక దినోత్సవం సందర్భంగా సీఐటీయూ జెండా ఎగరవేసి స్వీట్ పంపిణి చేయటం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు దేశ అభివృద్ధి వెనుక కార్మికుల శ్రమ చెమట చుక్కలతోనే ఈ దేశం ముందుకు సాగుతోందాని కార్మికులకు గౌరవం ఇవ్వడం మన బాధ్యత గ్రామంలో ఉన్న కార్మికులకు ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా నేను కృషి చేస్తానాని సర్పంచ్‌గా నేను మీకు హామీ ఇస్తున్నాను,గ్రామంలో కలిసికట్టుగా పని చేస్తేనే గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు కనపర్తి చంద్రశేఖర్ బోయిని సతీష్,నాయకులు ల్యాగల బాపురెడ్డి గొల్లపెల్లి మల్లేశం తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్ హమాలీ సంఘం అధ్యక్షులు బోయిని రాజకుమార్ బోయిని రమేష్, చందా వీరేశం, గుంటుక ఉమాపతి, లొకిని రాజు కర్ర అనిల్ కనుకుట్ల మహేష్,, పోతుగంటి తిర్మలయ్య,నాగయ్య వేములవాడ సతయ్య,పెసరి మతయ్య మట్టెల కొంరయ్య, బోయిని రాజు బోయిని జెల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## బతుకుదెరువు కోసం వెళ్లి.. విగట జీవిగా తిరిగి వచ్చాడు.

**ఎల్లారెడ్డిపేట మే 1( ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పొన్నాల వెంకటరెడ్డి గత పది రోజుల క్రితం మలేషియాలో గుండెపోటుతో మరణించిన విషయం పాఠకులకు తెలిసింది శుక్రవారం ఉదయం గొల్లపల్లి గ్రామానికి మలేషియా నుంచి శవపేటిక చేరుకుంది బంధువులు కుటుంబ సభ్యుల మిత్రుల మధ్య అంతిమయాత్రను నిర్వహించారు. అంతిమయాత్రలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య, కృష్ణారెడ్డి పలువురు నాయకులు రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు



**కరీంనగర్ కలెక్టర్, మే 1( ప్రజా-జ్యోతి )**ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కరీంనగర్ డిపో1,2లో శుక్రవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ అంబేద్కర్ బస్ స్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) మెంబర్ పడాల రాహుల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు.డిపో2లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు అంజన్ కుమార్ పాల్గొని జెండా ఎగురవేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. తర్వాత పడాల రాహుల్ ఆధ్వర్యంలో డిపో1,2 కార్మికులు, డిపో మేనేజర్లు, ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు కలిసి ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకున్నందుకు సంబరాలు నిర్వహించారు. ముఖ్యంగా 11 శాతం పీఆర్సీ పెంపు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలకు అనుమతి వంటి ప్రధాన డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించడాన్ని స్వాగతించారు.ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ 1886లో అమెరికాలో ఎనిమిది గంటల పని విధానం కోసం ప్రాణత్యాగం చేసిన కార్మిక అమరులను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో "బస్ కా పయ్యా నహీ చలేగా" నినాదంతో ఆర్టీసీ కార్మికులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 50 రోజుల సమ్మె చేసినా కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండు రోజుల్లోనే ప్రధాన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి ఆమోదం తెలిపిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులను అభినందించిన పడాల రాహుల్, ప్రజలకు లైఫ్‌లైన్‌గా ఉన్న ఆర్టీసీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు జక్కుల మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నం శ్రీనివాస్, కార్పొరేటర్ భూమయ్య, ఆకుల ఉదయ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జారిపోతుల వాసు, ప్రధాన కార్యదర్శి కొయ్యాడ వేణుగౌడ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు సుఫియాన్, ఎంప్లాయీస్ యూనియన్ రీజినల్ ప్రెసిడెంట్ ప్రకాష్, కార్మిక సంఘ నాయకులు మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి..

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్ బ్యూరో, మే 1( ప్రజా-జ్యోతి )**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించే నియోజకవర్గస్థాయి కార్యక్రమాలను అధికారులంతా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. శుక్రవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగే నియోజకవర్గస్థాయి సమావేశాలు ధాన్యం కొనుగోలు.. నీట్ పరీక్ష ఏర్పాట్లు.. రైతు వారం విజయవంతంపై కలెక్టర్ జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించి సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం జరిగే నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన వాటిని సమీక్ష నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. నీడ వసతి తాగునీటి సౌకర్యం ఇతర ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే డబ్బులు అందించాలని పేర్కొన్నారు. ఆదివారం జరగనున్న నీట్ పరీక్ష కు ఏర్పాటు పక్కాగా చేయాలని అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలుగో తేదీ నుంచి ప్రారంభమయ్యే రైతు వారం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న నేపథ్యంలో రైతు వారం కార్యక్రమాన్ని ఆదర్శంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే డి శ్రీనివాస్ రెడ్డి ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు సిపిఓ రామ్ దత్తారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి డిఆర్ డి ఓ శ్రీధర్ డిపిఓ జగదీశ్వర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణి మహాలక్ష్మికి ఘన సన్మానం

**సుల్తానాబాద్, మే 1: (ప్రజా జ్యోతి)** ఖేలో ఇండియా కోకో సెంటర్ సుల్తానాబాద్‌కు చెందిన రాష్ట్రస్థాయి క్రీడాకారిణి కంపల్లి మహాలక్ష్మి పదవ తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరచి ప్రశంసలు అందుకుంది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆమె తన పాఠశాలలో స్కూల్ ఫస్ట్ సాధించడం విశేషం.క్రీడలతో పాటు చదువులోనూ మెరుగైన ప్రతిభ కనబరుస్తూ మహాలక్ష్మి ద్వంద్వ రంగాల్లో రాణించడం అందరినీ ఆకట్టుకుంది. రాష్ట్రస్థాయిలో పలుమార్లు కోకో పోటీల్లో పాల్గొని తన ప్రతిభను నిరూపించుకున్న ఆమెను ఖేలో ఇండియా కోకో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్, స్పోర్ట్స్ సెక్రటరీ అమీర్ శెట్టి తిరుపతి, జిల్లా టగ్ ఆఫ్ వార్ సెక్రటరీ సంపత్ కుమార్ తదితరులు పాల్గొని మహాలక్ష్మిని అభినందించారు.

## మడిపల్లి పాఠశాలలో విద్యార్థులకు ఘన సన్మానం



**జమ్మికుంట, మే1 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2026 పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా అత్యధికంగా 518 మార్కులు సాధించిన ఎండి అఫ్రీన్ గ్రామ సర్పంచ్ తిరుమల వెంకటేష్, ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్, వార్డ్ సభ్యులు చంద్రమౌళి, శ్రీను, రాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుమల వెంకటేష్ మాట్లాడుతూ.. గ్రామ పాఠశాల విద్యార్థులు 100% ఫలితాలు సాధించడం చాలా ఆనందదాయకమని తెలిపారు. ఎండి అఫ్రీన్ వంటి విద్యార్థులు గ్రామానికి ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు., తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన అధికారులు

**వీణవంక, మే 1 (ప్రజాజ్యోతి)**

:వీణవంక మండలంలో ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఇ. విష్ణు 575 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచాడు. మండల విద్యాధికారి ఎస్. శోభారాణి తెలిపారు.పాఠశాలలో మొత్తం 30 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు డి. సంపత్ కుమార్ ఆచార్యులు వెల్లడించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ రాజ మల్లయ్య, ఎస్సై ఆవుల తిరుపతి, ఎంపీడీవో శ్రీధర్ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను అభినందించి వారి కృషిని ప్రశంసించారు.



## మంథని ఆర్టీసీ డిపో వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో మే డే జెండా ఆవిష్కరణ

**మంథని, మే 01 (ప్రజాజ్యోతి):** 140 వ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని బస్ డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూ ఎఫ్) డిపో సహాయ కార్యదర్శి వై.శ్రీకాంత్ రెడ్డి మే డే జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ మంథని డిపో కార్యదర్శి రాపెల్లి రాజయ్య మాట్లాడుతూ ఆనాడు పారిశ్రామిక విప్లవం తరువాత పెరిగిన శ్రమ దోపిడీకి నిరసనగా ఎనిమిది గంటల పని కోసం పోరాడారని, ఆ పోరాటంలో నలుగురు కార్మికులు మొట్టమొదటిసారిగా నెలకొరిగారని, వారి త్యాగాలకు గుర్తుగానే ప్రతి సంవత్సరం మేడే జరుపుకుంటున్నామని చెప్పారు.మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత కూడా పని పరిస్థితులు నానాటికి దిగజారిపోతున్నాయని, పని గంటల పెంపు యదేచ్ఛగా కొనసాగుతుందని, ఇటీవల నోయిడాలో కార్మికులు కనీస వేతనాలు, ఎనిమిది గంటల పని కోసం పోరాడితే 480 మందిని జైల్లో పెట్టారన్నారు. మే డే స్ఫూర్తితో కార్మికులంతా ఎనిమిది గంటల పనిని కాపాడుకోవాలని, అందుకోసం పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు. కార్మికులంతా సంఘాల కతీతంగా, ఐక్యంగా పోరాటం వల్లే, ఆర్టీసీ సమ్మె విజయవంతమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మంథని కమిటీ గౌరవ అధ్యక్షుడు బూడిద గణేష్, ఆర్టీసీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక లోకానికి 141వ మే డే శుభాకాంక్షలు

**తిమ్మాపూర్ మే 1 (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో ప్రపంచ కార్మికుల దినోత్సవంసందర్భంగా 141వ మేడే జెండా ఎగురవేసిన బోయిని తిరుపతి సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి అనంతరం ఆయనమాట్లాడుతూ 141వ మేడే సందర్భంగా తిమ్మాపూర్ మండలంలోని మొగిలిపాలెం, పోలంపల్లి మల్లాపూర్,పర్లపల్లి మన్నేంపెల్లి,నల్లగొండ మక్తపల్లె,తిమ్మాపూర్,ఇందిరానగర్ మండలంలోని పలు గ్రామాలలో ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరించడం జరిగింది.చికాగోలో కార్మికులు చేసిన పోరాట ఫలితంగానే 8 గంటల పని దినం నేటికీకొనసాగుతుంది కానీ ఇప్పుడుఉన్నటువంటి మోడీ ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 12 గంటలుగా మారుస్తూ చట్టాలు చేయడంజరిగింది.కార్మికులు తమ హక్కులు కోల్పోయేలా 44 చట్టాలను నాలుగు చట్టాలుగా కుదించి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు కావున మళ్లీ ఎనిమిది గంటల పని దినం కొరకై నాలుగు చట్టాల రద్దు కొరకై కార్మిక హక్కులు కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం పై కార్మిక లోకం పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్మిక సంఘాల నాయకులు పొనగంటి కేదారి,కాంతలా తిరుపతిరెడ్డి, సూరం మల్లేశం తిరుపతి, రాజయ్య భద్రయ్య,మర్రి కొమురయ్య,రాజేశ్వర్ రావు,పిట్టల శ్రీనివాస్ గంగిపల్లి శంకర్,పొన్నం కనకయ్య,ముత్త ఏళ్లస్వామి, శ్రీశైలం ఐలయ్య,పడాల సారయ్య, పప్పు రాజు పాల్గొనడం జరిగింది

